


పొద్దు పొడిచేవేళ. ఒక్కసారి పల్లె తల్లడిల్లింది! ఆ గూడెం లోని నాలుగు ఇళ్ళలో పసి పాపలు కళ్లు తెరువలేదు, కదలలేదు. తల్లులు పాలిచ్చే ప్రయత్నం చేస్తున్నా పసివాళ్లు నోరు తెరవలేదు! కదిపిచూశారు కదలికలు లేవు. తల్లులు తల్లిడిల్లిపోతూ నెత్తీనోరు కొట్టుకుంటూఉన్నారు. ఒక్క రాత్రే నలుగురు పసివాళ్లు ప్రాణాలను వొదిలారు. అంతుపట్టని అనర్థం. రచ్చ బండ దగ్గర చిన్న, పెద్ద కూడుతున్నారు. అందరి తలల్లోను ఊరికేమ యింది?' అనే ప్రశ్న!

కొందరు 'చేతబడి' అన్నారు. మరికొందరు 'ఊరికి కీడువచ్చింది. పండుగ చేయక పదేండ్లు అయింది' అన్నారు.

మంత్రగాండ్లను పిలిచి ఊరిపెద్దలు అడుగుతూ ఉన్నారు. 'చేతబడి, దయ్యాలు, భూతాలు ఉండవు' ఆ గూడెపు టీచర్ సత్యం అన్నాడు.

ఉండకుంటె పాము కరిచినప్పుడు, తేలుక రిచినప్పుడు, మంత్రించే సంగతిని గుర్తు చేశారు. వాటినే నమ్ముతున్నవాళ్లు.

"మంత్రగాళ్లను చెట్టుకు కట్టి అడిగితే సంగతేందో తెలుస్తది" అన్నారు.

"లేదు, మంత్రాలు ఉంటాయి అనేదీ మూఢనమ్మకం. నిజం తెలుసుకోక మూర్ఖంగా మరొకరిని బాధించకూడదు" అన్నాడు సత్యం.

"అయితే నేను మండలానికి వెళ్లి డాక్ట రును తీసుకొస్తాను" అన్నాడు సర్పంచ్ యాదగిరి.

"చంపినోళ్లు తేలవల్సిందే" అన్నారు కొందరు.

"మీరు మంకుపట్టు పడితే పోలీసులు వస్తారు" అన్నాడు సత్యం.

"వస్తారు కాదు అదిగో వస్తూనే ఉన్నారు" అన్నాడు వచ్చేవాళ్ల వైపు చూస్తూ సర్పంచ్. పోలీసులొచ్చారు, మధ్యాహ్నం వరకు డాక్టరు వచ్చాడు. రెవిన్యూ అధికారులు దిగారు. ఏం జరిగింది? ఎందుకు జరిగింది? ఎట్లా జరి గింది? అని అధికారులు ఆరా తీస్తునే ఉన్నారు. కావలివాడు వార్త చేరవేయడంతో కదిలొచ్చిన యంత్రాంగం తన పని చేస్తూనే ఉంది.

"అయ్యా నేను పుట్టి బుద్ధి ఎరిగిన నాటి నుండి ఈ ఊళ్లో ఇసుంటి రోగాలు రాలేదు" అన్నాడు ఉయ్యాల గోపయ్య. వయస్సు డెబ్బైకి పైనే ఉంటాయి.

"అదే మేము ఆలోచిస్తున్నాం" అన్నాడు డాక్టరు.

"నేను ఆలోచిస్తే తట్టింది ఈ ఫ్యాక్టరీలవ ల్లనే" అని అన్నాడు గోపయ్య రెండు చేతులు జోడించి. అందరు ఒకేసారి గోపయ్యవైపు చూశారు. అధికార్లూ 'ఆలోచించదగ్గ విష యమే' అన్నట్టు చూశారు. పొద్దంతా ఇదే విష యంమీద చర్చ జరిగింది. 'మనం భూము లను అమ్మకపోతే ఈ ఫ్యాక్టరీలు రాకపోవు. ఈ గతి పట్టకపోవు కదా' అని తల పట్టుకున్నారు ఆ ఊరి రైతులు. గూడానికి ఏదో కీడు మూడిన ట్టుందని గ్రహించిన కుక్కలు అటు ఇటు పరు గెత్తుతున్నాయి.

"అప్పటి డబ్బును చూసుకుంటే ఎప్పటికి ఉపవాసాలే మిగిలే" రాములు భార్య సీతమ్మ.

"అప్పుడు అందర్కి ఉద్యోగాలిస్తమనిరి" నడి వయసు వ్యక్తి రంగయ్యగుర్తు చేశాడు.

"ఉద్యోగాలా ఇంకేమన్నానా. ఎవరన్న పోయి అడిగితే ఎంసదివినవనిరి. చదవన ప్పుడు ఏం ఉద్యోగం చేస్తవు అనిరి" మరో వ్యక్తి వెంకులు అన్నాడు.

"అవి మందులు తయారు చేసే కంపె నీలు, వాటిలో ఆటోమేటిక్ మిషన్లు ఉంటాయి. వాటిని నడపాలి అంటే స్కిల్డ్ వర్కర్స్ కావాలి. అంటే ఆయా పనిని నేర్చుకున్న వాళ్లు కావాలికదా" అన్నాడు డాక్టరు.

"మరిమాకు చదువురాదని ఆల్లకు తెలుసు కదా ఏం కొలువులు ఇస్తమని ఆమాట అన్నట్టు" అని అడిగాడు వెంకులు. ఫ్యాక్టరీ వాళ్లతోనే డైరెక్టుగా మాట్లాడుతున్నట్టు ముఖం పెట్టి.

"అప్పుడు అన్నారేమో కాని ఇప్పటి పరిస్థితిని మనం చూస్తునేఉన్నాం కదా" అన్నాడు డాక్టరు.

"అంటే మాట మీద ఉండేది లేదా. సదువుకున్నోరు కదా? మాట అనే ముందే ఆలోచించి అనాలే. ఉన్నభూమి అమ్ముకొని చేసేందుకు పనిలేక దేశానికొకడు పోయిరి. వాళ్లొకతాడ, వాళ్లభార్యా పిల్లలొకతాడ. నాబోటి సేతగాని ముసలోల్లం కూటికి సస్తుంటిమి. ఆకలికి తోడు ఈ కొత్త రోగాలాయే" అన్నాడు గోపయ్య. అప్పుడు ఆయన కళ్లల్లో కన్నీరు వొలికింది. ఆ దృశ్యం అక్కడున్న అందర్ని కదిలించింది.

ఉపవాసాలతో పేగులు ముడుచుకపోయి, కడుపులు వెన్నుకు అంటుకపోయి ఎదరొమ్మున ఎముకలు కనిపిస్తు దుఃఖాన్ని కూడా భరించలేని బక్కబతుకులు!

"ఆ ఫ్యాక్టరీలని బందు చేపియ్యాలే అంతే" అన్నాడు ఓ నిరుద్యోగ యువకుడు.

"అంతే, అంతే" అన్నారు అక్కడున్న మిగతా యువకులు. అక్కడ ఉన్నవాళ్లందరు రకరకాలుగా మాట్లాడుతూ ఉన్నారు.

"అయ్యా ఈ ప్రాంతంలో తాటికల్లు ఎక్కువ. ఇక్కడినుండి చాలాచోట్లకు లారీలలో కల్లు పోసుకపోయేది, ఆ చెట్లనే కొట్టేశారు." అన్నాడు ఎంకులు.

"చెట్లు కొట్టేయకుండా ఫ్యాక్టరీలు ఎలాగ కడతారు" ఎం.ఆర్.ఓ. అడిగాడు.

"ఇగ కొట్టినయు కొట్టంగ చుట్టూర మిగిలనయి కల్లుగీస్తే ఆ కల్లు రంగే వేరుంటుంది. ఆకలి దప్పులకు తట్టుకోలేక దాన్ని తాగితే తెల్లవార్లు కడుపులో మంట, నిద్రరాదు, పొద్దున లేవంగానే కండ్లే తెరవరాదు" అన్నాడు మరో వ్యక్తి పిట్టల రామలింగం, తన భూమిపోయినాక కంపకట్టెకొట్టి బొగ్గులుగా కాల్చి పూటగడుపుకుంటున్నాడు. ఎండలో ఎండి వానలో తడిసి తానూ బొగ్గురంగులోకి మారాడు.

"ఆ ఫ్యాక్టరీలు ఒదిలే రసాయనిక గాలి వల్లా అని అట్లా అయ్యే అవకాశముంది" అన్నాడు డాక్టరు.

"అట్లనే అయితుంది సారు. అందరూ నిద్రపోయినంక అర్ధరాత్రి ఆ మందులు కల్పిన నీటిని వదులుతారు. ఆ నీరు పారినంత భూమిల గడ్డీ మొలవదు. పొగ పోయినంత దూరం కల్లుగూడ విషపూరితం అయ్యి ఇగో ఈ అవస్థలు" అన్నాడు అప్పటివరకు శ్రద్ధగ విన్న ఆ గ్రామ సర్పంచ్ యాదగిరి.

"మీరు ఎం చెప్పదలచుకున్నారో మీ పంచాయతీ బోర్డులో పెట్టి ఓ తీర్మానంచేసి ప్రభుత్వానికి పంపండి, మేంకూడా మా రిపోర్టును పంపుతాం" అన్నాడు డాక్టరు.

"గ్రామపంచాయతీ వాళ్లు తీర్మానం చేస్తారా నెలనెల గ్రామ పంచాయతీకి వేలకు వేలు ముడుతూనే ఉంది, వాళ్లెందుకు తీర్మానాలు సేస్తరు" అన్నాడు వెంకులు ఎం.ఆర్.ఓ. వైపు చూస్తూ.

"చూడు మామ ఇప్పటివరకు వాళ్లు ఇచ్చిన డబ్బు కాలువలు కట్టిచ్చినం, దీపాలు పెట్టిచ్చినం, రోడ్లు వేయించినం, గుడి అంటె వాళ్లే కట్టించ్చిండ్రనుకో" అన్నాడు సర్పంచ్.

"కట్టియ్యరు గుడికట్టిస్తరు, గుడికట్టిచ్చి బాగానే భజనసేయమంటరు. మరి కడుపు సంగతేమిటి? దాని గురించి ఎవరు ఏం చెయ్యరు" అన్నాడు గోపయ్య. కాసేపు ఎవ్వరు ఏం మాట్లాడకుండా మౌనంగా ఉన్నారు.

"ఆలోచించేది ఏంలేదు ఫ్యాక్టరీలను కూలగొడదాం. ఎవని భూమిని వాడు దున్నుకుందాం" అన్నాడు మొదటి యువకుడు అదొక్కటే మార్గం అన్నట్టు చూస్తు.

"చూడండి ఇది ఫ్యాక్టరీల కాలుష్యం మూలంగా వస్తున్న ఇబ్బంది. సర్పంచ్ మూలంగాకాదు. ఒకవేళ మీరు ఆయనే కారణం అనుకుంటే ఆయన దిగిపోతాను అంటున్నాడు. అదలాఉంచండి. ముందు మనం ఈ రోగాల నుండి తప్పించుకోవడం ఎట్లా?" అన్నాడు సత్యం. "అదే, మీరేమి చెప్పుతారో చెప్పండి" అన్నాడు యాదగిరి.

"అది అయ్యేపనా? మన భూములను మనమే గద అప్పుడు అమ్ముకున్నది" అన్నాడు సర్పంచ్.

"నీవు అట్లే మాట్లాడతవు. నీకు అంతో ఇంతో ఇస్తరు కద" గుంపులో ఒకరు అన్నాడు.

"సరే నాకిస్తుండ్రో యిస్తలేరో ఇప్పుడు నేను ఇస్తలేరు అంటే నమ్ముతారా? నాకంటె ముందు నలుగురు సర్పంచ్‌లు చేసిండ్రు కదా వాళ్లకిస్తే నాకిచ్చినట్టే" కొంచెం బాధగా అన్నాడు.

"నీకేంది నీ భార్యపిల్లలను పట్నంలో పెట్టినవు. నువ్ అక్కడనే ఉంటున్నవు. ఈ బాధలు నీకెక్కడివి" మరొకరు అన్నారు.

"సరే నా బాధలు నాకున్నాయి. నాపొట్టతిప్పలకు అక్కడ నాపనేదో నేను చేసుకుంటున్న. నేనైతే ఊరిని మరచిపోయి అక్కన్నే ఉంటలేను కదా?"

"అట్లంటె. ఊరిడిసి ఎందరు దుబాయికి, బొంబాయికి పోలేదు? అంతెందుకు పట్నంలో లేరా?" అన్నాడు నిలదీసినట్టు చూస్తు. మళ్లీ అందరిలో కాసేపు మౌనం చోటుచేసుకుంది.

"అయితే మనవూరి కొచ్చే బాధలట్టంటికి నేనే కారణమైతే ఈ సర్పంచ్ తనానికి నేను రాజీనామా చేస్తాను. మీరు మరొకరిని ఎన్నుకొండి" అన్నాడు యాదగిరి. ఉన్నచోటు నుండి కదులుతూ.

"చూడండి ఇది ఫ్యాక్టరీల కాలుష్యం మూలంగా వస్తున్న ఇబ్బంది. సర్పంచ్ మూలంగాకాదు. ఒకవేళ మీరు ఆయనే కారణం అనుకుంటే ఆయన దిగిపోతాను అంటున్నాడు. అదలాఉంచండి. ముందు మనం ఈ రోగాల నుండి తప్పించుకోవడం ఎట్లా?" అన్నాడు సత్యం.

"అదే, మీరేమి చెప్పుతారో చెప్పండి" అన్నాడు యాదగిరి.

"చెప్పాము కదా విషయాన్ని ప్రభుత్వానికి తెలియజేయాలి అని" అన్నాడు డాక్టరు.

"ఇంతకుముందే ఎన్నో దరఖాస్తులు ఇచ్చినం. ఎం.ఎల్.ఏ.కు మంత్రిగారికి ఇచ్చినం. ముఖ్యమంత్రిగారికి ఇచ్చినం సార్. ఎవరు ఏం చేయలేదు. ఎవ్వరిదగ్గర్కి వెళ్లినా 'చూసాం, చేస్తాం' అన్నారేతప్ప ఇప్పటివరకు ఎవ్వరు ఏం చేయలేదు" అ్నాడు సర్పంచ్.

"నేను చెప్పాను కదసార్ రాత్రికి రాత్రే కూలగొడితే పాయే" అదే యువకుడు.

"అది నీవనుకున్నంత ఈజీపనేమికాదు మిత్రమా. లాఅండ్ ఆర్డర్ ప్రాబ్లంగా మారుతుంది. అప్పుడు వ్యవహారం చేయిదాటిపోతుంది. అందరూ జైల్‌పాలైనా అయినా అవ్వొచ్చు" అన్నాడు అప్పటివరకు వింటున్న రెవిన్యూ అధికారి.

"అయితే మంచిదేసార్ అందులోనైనా ఇంత కూడు దొరుకుతది" అన్నాడు ఆ యువకుడు. ఆ మాటకు రెవిన్యూ అధికారికి రాబోయిన నవ్వు నోట్లోనే ఆగింది. అందరు కాసేపు ఆలోచిస్తూ నిలుచున్నారు. పంటలు లేక, పనిదొరకక యువత ఎలా ఆలోచిస్తుందో పై మాటలద్వారా ఊహించవచ్చు.

(సశేషం)

## లయ లాస్యం!



'స్వయంవరం' చిత్రంలో నటించిన లయ బిజీ తారగా మారుతోంది. ఒకప్పుడు 'భద్రంకొడుకో' చిత్రంలో బాలతారగా నటించిన ఈ బేబి కుమారిగా మారిన తరువాత 'స్వయంవరం' చిత్రంతో మళ్లీ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. హీరోయిన్‌కు కావలసిన పర్సనాల్టీ అంతగా లేకపోయినా చక్కటి నటనను ప్రదర్శించి నిర్మాత, దర్శకులను ఆకర్షించింది. కోడి రామకృష్ణ దర్శకత్వంలో తయారైన 'మా బాలాజీ' చిత్రంలో నవీన్ ప్రక్కన రెండవ హీరోయిన్‌గా నటించింది. ప్రస్తుతం కృష్ణారెడ్డి దర్శకత్వంలో తయారయ్యే చిత్రంలో నటించబోతోంది. ఆమె భవిష్యత్‌కు ఈ చిత్రాలు పునాదిగా నిలుస్తాయని చెప్పవచ్చు.

(గత సంచిక తరువాయి)

"ఎన్ని ప్రభుత్వాలు మారినా మా బ్రతుకు ఏం మారలేదు. ఎవర్కి ఓటేసినా ఎవ్వరేమి చేయ కపోయిరి" అంటూ కంటనీరు పెట్టుకున్నాడు గోపయ్య.

"మరీ ఆట్ల అంటె ఎట్లా. మొద టికి ఇప్పటికీ కొంత మార్పొ చ్చింది. ఇంకా రానున్నది." అన్నాడు ఎం.ఆర్.ఓ.

"ఉన్న భూమిని అమ్ముకొని ఎవర్నంటే ఏం లాభం?" అంటూ గుణిసింగి సీతమ్మ.

"అప్పటి మేలు చూసుకుని ఎప్పటికి బ్రతుకుతమనుకున్నరు మా మొగోళ్లు" అంటూ అంగలా ర్చింది ఓ ముసలామె.

"ఊకె ఆలోచించేదెందుకు. అందరంపోయి ఈ ఫ్యాక్టరీలు నడ వకుంట ఆపేయాలి" అన్నాడు వెంకులు.



# ఊరు అదృశ్యం

– బోయ జంగయ్య

"స రే అంటే సరే" అనుకున్నారు అందరూ.

మరునాడు ఫ్యాక్టరీల గేట్లముందు గూడా నికి గూడెమే కదిలొచ్చి బైఠాయించింది. ఫ్యాక్టరీ బస్సులను గేట్లముందే ఆపేశారు. వాళ్లకు మద్దతుగా ఎర్రజెండాల నినాదాలు.

"మా భూములు..." ఓ కామ్రేడ్ అనగానే–

"మాకు తిరిగి ఇవ్వాలి" అన్నారు అందరు.

"కాలుష్యం నుండి..." చుట్టుపక్కలనుండి అప్పుడే అక్కడికి చేరుకున్న మూడురంగుల జెండాలవాళ్లు అనగానే.

"మమ్ములను కాపాడేలే" అన్నారు వాళ్ల అనుచరులు.

ఈలోపు హైదరాబాద్‌లో ఫ్యాక్టరీ యజ మానుల ఇళ్లను కాషాయపు జెండాలవాళ్లు చుట్టుముట్టారని వార్త. అది తెలవగానే రెండు పార్టీల వాళ్ళు ఆలోచనలో పడ్డారు. ఆ తరు వాత లారీలతో పెద్దసంఖ్యలో జనం వచ్చే శారు. అక్కడంతా పొద్దుతిరుగుడు పూలతోట ఉన్న దృశ్యం. అది చూసి అప్పటివరకు అక్క డున్న వాళ్ళు ఇక లాభంలేదు అంటూ జారు కున్నారు. మిట్టమధ్యాహ్నం ఎర్రని ఎండ. ఉదయం వచ్చి కూర్చున్న గూడెం జనం మాత్రం కదలడంలేదు. చుట్టూ ఉన్న ఊళ్ల వాళ్లు వచ్చి మద్దతు ప్రకటిస్తూనే ఉన్నారు. హైదరాబాద్‌లో ఉంటున్న తమ తమ యజ మానులకు ఫ్యాక్టరీవాళ్లు ఫోన్‌ద్వారా విష యాలను ఎప్పటికప్పుడు తెలియపరుస్తూనే ఉన్నారు. అన్ని పార్టీల వాళ్లు కల్లోలం సృష్టిం చారు. పోలీసులు వచ్చారు. జనాన్ని చెదరగొ ట్టాలని చూశారు. ఎవ్వరూ వినేటట్టు లేరు. పోలీసులు లాఠీలు ఊపారు. జనం రాళ్లందుకు న్నారు. పరిస్థితి విషమించడం చూసిన పోలీ సులు రిజర్వుడు బలగాలను తెప్పించుకు న్నారు. చేజారితే ప్రమాదమని గ్రహించిన డి.ఎస్.పి. టియర్‌గ్యాస్ వదలమన్నారు. కొద్ది క్షణాల్లో అక్కడంతా అయోమయం. జనం చెల్లాచెదురై రోడ్లవెంట పరుగెడుతున్నారు. సర్పంచ్, ఛోటా, బడా నాయకులు పోలీసు లతో తగాదా పడుతున్నారు. 'ప్రజలను వదలి కేపిటలిస్టుల కొమ్ము కాస్తున్నారని' పోలీసు లపై విరుచుకు పడుతున్నారు. గూడెంవాళ్ల మధ్య, పారిశ్రామికవేత్తలమధ్య ఘర్షణ మొద లైంది.

★ ★ ★

ఆ సాయంత్రం పసికూనలను మట్టిలో పూడ్చింది సీతమ్మ. పిల్లలు గుర్తొచ్చి కంట నీరూరింది సీతమ్మకు. ఆమె భర్త రాములు బొంబాయికి బ్రతుకుతెరువుకోసం పోయిన్నా టినుండి ఆమె ఆ ఇంట్లో ఒంటరిదైపోయింది. చేతికందిన కొడుకు ఉద్యోగం దొరక్క ఎటు వెళ్లింది తెలియక రోజుకు ఒక్కసారైనా ఏడు స్తూనే ఉంటుంది. ఆ రోజుల్లో ఆ రామునికి పదునాలుగు ఏండ్ల వనవాసం అయితే, ఈ రోజుల్లో భూమి అమ్మిననుండి కష్టాలు మొదలై తన రామునికి పదునాలుగు సంవత్స రాలు నిండాయి. గతం కళ్లముందు కదలగా సీతమ్మకు ఆ రాత్రి నిద్ర పట్టలేదు. అంత పెద్ద పెంకుటింట్లో తోడుకోసం పిలుచుకున్న ముస లమ్మ గుర్రు పెడుతూ పడుకుంది.

ఏ బాధలేని మనిషిని నిద్ర నీడలాగ వెంటా డుతూ ఉంది. బాధలున్న మనిషికి తన నీడ కూడా తనకు దూరం అవుతున్నది.

సీతమ్మ పదిహేను ఏండ్లకింది తన సంసా రాన్ని గుర్తు చేసుకుంది.

"హైదరాబాద్‌నుండి నార్కెట్‌పల్లి ఆఖరి శివారు వరకు భూమి అమ్ముడుపోయింది. వంటిమీద పచ్చలాగ భూమిమీద అన్నీ హద్దులే! రోడ్డు పక్కమ్మటే అయితే ఫ్యాక్టరీలు, కాస్త లోపలికైతేనేమో కాలనీలు, గుట్టా–పుట్ట లను వదలడంలేదు. రాములు ఈ పదెకరాలు ఉంచుకుని ఏం చేస్తావు?" అన్నాడు భూము లను అమ్మి కొనిపెట్టే బ్రోకర్. ఇద్దరు తన భూమిలో నిలబడి మాట్లాడుతున్నారు. కొంత దూరంలో కారు ఆపుకుని పక్క భూమినంతా కొని ఫెన్సింగ్ చేయించిన రాజు, ఇంకెవరో మాట్లాడుకుంటూ ఉన్నారు. కనుచూపు మేరంతా మా రెడ్డిగూడెం శివారే!

"చెప్పు రాములు, రాజుగార్కి చెప్పి నీకు గిట్టుబాటు ధర ఇప్పిస్తాను. ఓ మాట అను" అన్నాడు బ్రోకరు, తన పంచెను మోకాళ్ల వరకు లేపి పట్టుకుని.

ఆయన చుట్టూ చూశాడు. కనుచూపు మేరంతా అప్పటికే అమ్ముడుపోయింది. ఒక్క ఊరు, ఊరివైపు ఉన్న తరిపొలాలు, తమ భూమి తప్ప. అది తాతలనుండి వస్తున్న ఆస్తి.

"అంతా అమ్ముడుపోయినంక నీవు ఒక్కడివే ఏం పండిస్తావు?" అన్నాడు బ్రోకర్.

"ఏం ఫ్యాక్టరీ పెడతాడట?" అని అడిగాడు ఆయన.

"ఎలకల మందు ఫ్యాక్టరీ. ఏ ఫ్యాక్టరీ పెడితే మనకెందుకు. మనది మనం చూసుకోవాలె" అన్నాడు బ్రోకర్. కుడిచేతిలోని ధోవతి వదలి, అదే చేతిని రాములు భుజంమీదుంచి.

"అట్లా అంటే, దానివల్ల ఊరికి ఉపకారమా, అపకారమా కూడా ఆలోచించాలే కదా?" అన్నాడు అక్కడికి ఆయన.

"ఊరు సంగతి వదిలేయ్. మనమీద మనకు మమకారం తగ్గకుండా చూసుకోవాలి. ఇక్కడ పదెకరాలు అమ్మి మరోచోట ఇరవై ఎకరాలు కొనుక్కోవాలి. కొందరు కోస్తా రైతులు చూడు. అక్కడ వాళ్ల భూములు పెచ్చుకు అమ్ముకొనిచ్చి మన దగ్గర తక్కువకు ఎకరాల కొద్ది కొని, కొత్తగూడాలనే కడుతున్నారు. మనమేమో ఉన్న ఊరు వదలం. బ్రతుకు కూడా ఉన్నచోటే ఉంటుంది. మళ్లీ కలుస్తాము, ఆలోచించి చెప్పు. ఇక్కడ ఫ్యాక్టరీ పెడితే పదిమందికి పని దొరుకుతుంది. మీ పిల్లగాడు చదువు కుంటున్నాడన్నావు, అతనికి ఓ నౌకరి ఖాయం" అంటున్నప్పుడే కారు హారన్ మోగింది.

"అదిగో, రాజుగారు పిలిస్తున్నారు. ఈలోపు మళ్లొస్త, ఆలోచించుకో. మా మాట విను బాగుపడతావు" అంటూ అక్కడినుండి కదిలాడు బ్రోకర్. వారం రోజుల తరువాత రిజిస్ట్రేషన్ ఆఫీస్‌లో నోట్లు ముట్టినాక సేల్‌డీడ్ మీద సంతకం చేశాడు ఆయన. తాను వేలిముద్రలు వేసేటప్పుడు ముందు రెండు కన్నీటి బొట్లు రాలినాయి. గుర్తు రాగానే మళ్లీ కళ్లలో నీరు ఊరింది.

తన పొలంలో సకల పంటలు పండేవి. పశువులతో కళకళలాడే దొడ్డి కూలిపోయింది. మేకలన్నీ పోయి కోడిపిల్లలు మిగిలాయి. ఇంటి ముందు పేడకుప్ప పోయి ఒట్టి కసువుదిబ్బ మిగిలింది. పండుగనాడు కొనుకొచ్చుకునే పప్పులు తప్ప ఇంట్లోనే ఉండే కందులు, పెసలు, అలసందలు కరవైనాయి. వాకిట్లో ఎండ పోసుకునే మిరపపండ్లు మళ్ల చూసేదెప్పుడు? పండుగలప్పుడు, నోములప్పుడు దర్వాజాలకు పందిట్లో వేలాడే బంతిపూల దండలు చూడక ఎన్నాళ్లైంది? ఆనాడు భూమిని అమ్ముకోకపోతే ఈనాడు ఈ గతి పట్టేదికాదు. పంట పొలాలన్నీ ఫ్యాక్టరీలు అయిపోయె. పంటచేల పైనుండి వచ్చే వెచ్చని గాలి పోయి కంపుగాలి పీల్చవల్సి వచ్చె. తేనెటీగల మోత ఎటుపోయిందో, కాయలను, కంకులను మోసినచోట ఇటుకలు మోస్తిమి. పంటలను రాసిపోసిన కల్లంలో సిమెంట్, కంకర కలిపితిమి.

ఆనాడు ఎకరానికి ఎంత యిచ్చింద్రని? అతడిచ్చిన డబ్బు ఉందా! కర్పూరంలాగ కరిగిపోయె! పిల్లపెండ్లికి, పిలగాని చదువుకు కొంత, కోళ్లఫారమని పెడితే కొంపముంచిపోయె. అదేమి మాయరోగమో రెండు రోజుల్లో గుడ్లకొచ్చిన కోళ్లు చచ్చె. తెరిపిలేని తుపాను గాలొచ్చి షెడ్డు రేకులు లేసిపోయె. దెబ్బమీద దెబ్బ— లేవకుంట అయిపోయె.

అదేం చిత్రమో ఊళ్లోను,
ఊరుచుట్టూ ఉన్న ఆకులు పచ్చగ
కాకుండా పండకముందే
రాగిరంగులోకి మారుతున్నాయి. ఈత
ఆకులు ఎండుచొప్పలాగ, తాటాకులు
సగం ఎండిపోయి ఉంటున్నాయి.
చెట్లమీద పక్షులు వాలడంలేదు.
కోళ్ళఫారాలన్నీ, కొమ్మల్లో కాకులు
వదిలేసిన కాలి గూళ్లలాగ
మిగిలిపోయినయి.

ఏమంట భూమిని అమ్మినామో బతుకే బండలపాలాయె! ఏట ఏడు ధాన్యాలతో, పాలు—పెరుగు తిన్నోళ్లకు ఎంత దరిద్రం దాపురించె.

పక్క ఊరులో ఉన్నంతవరకు చదివి ఆ తరువాత ఆగిపోయి చెయ్యెత్తు కొడుకు ఎటుపోయెనో తెలవకపోయె. చేయగలిగింది పొలం పనులాయె. కనుచూపు మేర దున్నే భూమి ఎక్కడ? పొలాలెక్కడ? ఫ్యాక్టరీలొస్తే అందర్కి పనులొస్తయి అనిరి. అంటే ఆ కట్టేటప్పుడు పారపని, తట్టపనేనా? అదైన ఎంతకాలం నడిచింది?

అదేం చిత్రమో ఊళ్లోను, ఊరుచుట్టూ ఉన్న ఆకులు పచ్చగ కాకుండా పండకముందే రాగిరంగులోకి మారుతున్నాయి. ఈత ఆకులు ఎండుచొప్పలాగ, తాటాకులు సగం ఎండిపోయి ఉంటున్నాయి. చెట్లమీద పక్షులు వాలడంలేదు. కోళ్ళఫారాలన్నీ, కొమ్మల్లో కాకులు వదిలేసిన కాలి గూళ్లలాగ మిగిలిపోయినయి. దేశాలు పట్టిపోయినోళ్లు పోగా మిగిలిన జనం, ఆడవాళ్లు రంగు వెలిసిన పాతచీరలాగున్నారు. మగవాళ్లు ఎండిపోయిన కొబ్బెరికాయల్లాగున్నారు. ముక్కుల్లో దురద, కళ్లపొంటి నీరు కారడంలాంటి కొత్తకొత్త రోగాలు మొదలాయె. ఎడ్లు, దొడ్లు ఒకటేమిటి, ఎటుచూసిన ఏదో ఓ లోటు. పల్లెపల్లెలాగ కాకుండా పాడుపడ్డ గుడిలాగే ఉంది. అనుకుంటా కలత నిద్రలోకి జారుకుంది సీతమ్మ.

★ ★ ★

పక్క ఊళ్లో ఉన్న ఎస్.టి.డి. బూత్‌నుండి నెంబర్ డైల్‌చేసి—

"హల్లో సర్పంచ్‌గారా?" అడిగాడు ఉపసర్పంచ్ మల్లేశం.

"మాట్లాడుతున్న" అవతలి కంఠం.

"మీరు వెంటనే బయలుదేరి మన ఊరు వచ్చేయాలి."

"అంత అర్జెంటా!"

"అర్జంటే. గూడమంతా ఆగంఆగం అయిపోయింది. రాత్రి జీబుల్లో కొందరొచ్చి జనాలను కొట్టి ఎవరికైనా చెపితే మళ్లొరోజు వచ్చి ఊరుకు నిప్పుపెట్టి అందర్ని కాళ్లు, చేతులు కట్టి అదే మంటల్లో పడేస్తం అన్నారు. ఏం జెప్పం, చేతుల్లో చైనులు, ఇనుపసువ్వలు, సురకత్తులు ఉన్నాయి. వచ్చే రాకడనే ఎక్కడ ఉన్నోళ్లను అక్కడ పట్టుకుని కొట్టబట్టిరి." ఉపసర్పంచ్.

"ఎక్కడొళ్లూ? ఎందుకొచ్చింద్రట?"

"ఏది చెప్పలేదు. ఒచ్చెరాకడ కొట్టుడే కొట్టుడు. ఆకర్న పోయేటప్పుడు మీలో ఎవరైనా ఫ్యాక్టరీల తెరువు పోతిరి చంపేస్తం జాగ్రత్త" అన్నారు. ముండాకొడుకులు తాగి ఉన్నరు. ఏం చెప్పిన వినేటట్లు లేరు. అడ్డం వచ్చిన ఆడోళ్లను కూడా కొట్టింద్రు. గూడెమంతా గడగడ వనికిపోతుందనుకో. ఇక్కడికొచ్చినంక మాట్లాడుకుందాం వెంటనే వొచ్చెయ్." అని మల్లేశం ఫోన్ పెట్టేశాడు.

సర్పంచ్ తలనిండా ఆలోచనలే. 'ఫ్యాక్టరీ నా కొడుకులు పైసల మస్తీతో ఇదంతా చేయించి కష్టాలను కొనితెచ్చుకున్నారు. నాతోటేమో 'కాలుష్య నిరోధపు పద్ధతుల ద్వారా ఊరికి అపాయం జరగకుండా చూద్దాం. దయచేసి మీరే జనాన్ని కంట్రోల్ చెయ్యాలి. వాళ్లు మీరు చెపితేనే వింటరు. మేము ఏం మాట్లాడినా వాళ్లు రెచ్చిపోతున్నారు' అని అన్నారు. నేను ఊళ్లో లేనిది చూసే ఈ పనికి పాలుపడ్డరు. వీళ్లను క్షమించేదిలేదు' అనుకుంటా స్కూటర్ స్టార్ట్ చేసుకుని బయలుదేరాడు.

అంతకుముందే పోలీసులు జీపులో వచ్చి "రాత్రి ఊళ్లో కొచ్చిందెవరు?" అని ఆరా తీస్తూ ఉన్నారు.

"ఎందుకొచ్చారు?" అని పోలీసులు అడుగుతూ ఉన్నారు. తెలియదని జనం అంటూ ఉన్నారు.

"ఎవరెవరిని కొట్టారు?" ఎస్.ఐ. ప్రశ్న.

దెబ్బలు తిన్నవాళ్లు గుడ్డలు తొలగించి కందిన భాగాలను చూపించారు.

(సశేషం)



# ఊరు అదృశ్యం

— బోయ జంగయ్య

(గత సంచిక తరువాయి)

"వాళ్లు కొడుతుంటె మీరేమీ అనలేదా?" అడిగాడు ఎస్.ఐ.

"అసలు నోరెత్తనిచ్చిండ్రా తండ్రి?" ఓ బాధితుడు.

"ఎంతమంది ఉన్నరు?"

"ఇరవైదాక ఉన్నరు" అని చెప్పాడు వెంకులు. వెంకులను చైన్‌తో కొడితె వీపున చర్మం చిట్లిందని అంగి విప్పిచూపించాడు.

"ఇరవైమందిని ఊరంతా కలిసి ఏమీ చేయలేకపోయూరా?" ఎద్దేవా చేసినట్లు అన్నాడు ఎస్.ఐ. ఎవరూ మాట్లాడలేదు. మౌనంగా నిలుచున్నారు.

"మరి మాకెందుకు ఫిర్యాదు చేయలేదు?" అడిగాడు హెడ్, జీపు దగ్గరనుండి మంది లోకి వస్తూ.

"సర్‌పంచ్ రాగానే..." మెల్లగా అన్నాడు మల్లేశం.

"అంటే సర్‌పంచ్ లేంది గంజే తాగటంలేదా?" ఎస్.ఐ. గద్దింపు.

ఈసారికూడా ఎవరూ మాట్లాడలేదు. ఒకరి ముఖాలు ఒకరు చూసుకుంట నిలుచున్నారు.

"రాత్రి వచ్చింది గూండాలు అనుకుంటున్నారేమి. కాదు." అని సీరియస్‌గా అనగానే అందరూ ఎస్.ఐ. వైపు చూశారు.

"వాళ్లు తుపాకులతో వచ్చారు. మిమ్ములు డబ్బుకూడా అడిగ్గారు అవునా?" మళ్లీ తానే అన్నాడు. అందరూ ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు. ఆయన ఏమంటున్నది ఎవ్వరికి అర్థం కాలేదు.

"రాచకొండవైపు ఎవరు తిరుగుతున్నారో మీకందరికీ తెలుసుకద" అంటూ అందరివైపు చూశాడు. మిగిలిన పోలీసు జవానులు అవును అన్నట్లు చూస్తూ ఉన్నచోట నుండి కదిలారు.

"వాళ్లు మా దగ్గర్కి ఎందుకు —" అనేలోపే.

"వస్తరు అంటవు. మీ భూములు అమ్మిన పైసలు ఇంకా ఏమన్న ఉన్నాయో ఏమో అని" అన్నాడు హెడ్ కానిస్టేబుల్ ఎస్.ఐ. మాటలకు మద్దతుగా.

"వాళ్లు ఫ్యాక్టరీ వాళ్లగూండాలు సారు" అన్నాడు మల్లేశం. తాను కళ్ళార చూసిన అన్నట్లు చెబుతూ.

"అని నీవంటే మేం నమ్మాలా?" అంటూ ఎస్.ఐ. గుడ్లురిమిచూశాడు. మక్కెలిరుగుతయి జాగ్రత్త అన్నట్లు.

"ఆద కనబడతనే ఉంది" మల్లేశం అనేలోపే.

"వీడు ఇన్‌ఫార్మర్‌లాగున్నాడు, చూడు" అన్నాడు ఎస్.ఐ. మతలబ్‌గ.

హెడ్ అతన్ని పక్కకు తీసుకెళ్లి జీపు ఎక్కమన్నాడు.

"ఏమిటి అతన్ని జీపు ఎక్కమంటున్నారు" అంటూ అడిగాడు అప్పుడే అక్కడికి వచ్చిన సర్పంచ్.

"ఓహో సర్పంచ్‌గారా, ఊరు తగలబడుతుంటే తమరు పట్నంలో పార్టీ చేసుకుని ఇప్పుడొస్తున్నారా?" అన్నాడు ఎస్.ఐ. వెటకారంగా.

"మీరు మాత్రం రాత్రి వచ్చారా? మీరొచ్చింది ఇప్పుడేగా" అన్నాడు సర్పంచ్ తొణక్కుండా.

"మంచిది అందరం ఇప్పుడే వచ్చాం. ఎక్కండి, జీపుఎక్కండి, స్టేషన్‌లో మాట్లాడుకుందాం" అంటూ జీప్‌వైపు నడిచాడు ఎస్.ఐ.

"ఎవరు జీపు ఎక్కరు. అందరం నడిచేవస్తాం" అన్నాడు సర్పంచ్ తన జనంవైపు మళ్లీ.

"అందరెందుకు? చెబుతుంటే సమజ్ అయితలేదూ, సార్ ఎవర్ని రమ్మంటే వాళ్ళే రావాలి అంతే" అన్నాడు హెడ్ తనటోపీని సరిచేసుకుంటూ.

"ఊళ్లో జరిగిందేదో ఊళ్లోనే ఊరందిరిని అడిగి తెలుసుకోవాలి గానీ స్టేషన్‌కుపోయి ఏం జేస్తం" అన్నాడు సర్పంచ్ హెడ్‌కానిస్టేబుల్‌ను ఉద్దేశిస్తూ.

"రాత్రి వచ్చింది గుండాలుకాదట. నేను ఇన్‌ఫార్మర్‌నట. వాళ్లు ఇష్టమొచ్చినట్టు అంటున్నారు" అన్నాడు ఉపసర్పంచ్. అందరూ తలా ఓమాట అంటున్నారు. అక్కడున్నవాళ్ళు పోలీసువాళ్లను ఎవరు ఏమంటున్నారో తెలియని పరిస్థితి. బలవంతంగా సర్పంచ్‌ను. ఉపసర్పంచ్‌ను జీపులోకి తోశారు. అది చూసిన జనం రెచ్చిపోయి చుట్టుముట్టి జీపును కదలకుండా చేశారు. ఎస్.ఐ. రివాల్వర్‌ను చేతిలోకి తీసుకున్నాడు. పోలీసులు జనాల మధ్యన ఘర్షణ పెరిగింది. లాఠీఛార్జి జరిగింది. రాత్రి గుండాలు ఉదయం పోలీసుల జులుం. గూడెం గాయపడ్డది.

ఆరోజు తెల్లవారేసరికి ఏ ఇంట్లో కోడికూయలేదు, పొగరాజలేదు, ఏవాకిట్లో కల్లాపు చల్లలేదు. తమ కోసం దాచుకున్న తేనెను నరుడు దోచుకోగా పొట్టి తెట్టెమాత్రమే మిగిలినట్లు ఆ వూరు!. ఆ వూళ్లో ఎవరులేరు, నిన్న మొన్న కోతలుకాగ, కొయకళ్లమళ్లు బోసిగ కనిపిస్తూ ఉన్నాయి. దొడ్లలో పశువులు లేవు. ఈ జనం ఎటు వెళ్లినట్లు? నాటేదారి ఖర్చులు ఏది? ఒక్కరాత్రే గూడెం మొత్తం ఖాళీ, అవును ఫ్యాక్టరీల కాలుష్యపు విషగాలులు? యజమానులకక్ష సాధింపు గుండాగిరి! మరొకవైపు పోలీసు లాఠీదెబ్బలు! తట్టుకోలేక ఊరొదిలిపోయారా? ఏ ఒక్కరు తనతో మాట మాత్రమైనా చెప్పలేదే!చెపితేనేను అడ్డుపడతాననా? అందరుఅదే నిర్ణయం తీసుకుంటే నేను మాత్రం ఏం చేస్తాను. అందరూ ఊరొదిలివెళితే నేను మాత్రం ఒక్కణ్ణే ఈ ఊళ్ళో ఉంటానా? 'బతికి వుంటే బలుసాకు తినైనా—' అన్నారుగా పెద్దలు. అందుకేనేమో ఊరువదలి వెళ్ళారు!

ఓ పిల్లి 'మావ్, మావ్' అంటూ ఆ ఇంట్లో నుండి ఈ ఇంటికి తిరుగుతూ వుంది. దానివెనకాల దాని నాలుగు పిల్లలువున్నాయి. బడివొదిలినాక కనిపించే క్లాసు రూముల్లాగ ఆ ఇండ్లు. వాళ్ళంతా వెళ్ళిపోయాక తాను మాత్రం ఇక్కడవుండి ఎంచెయ్యాలి అనుకుంటూ, ఇంటికి తాళంవేసి రోడ్డువైపు నడి

చాడు. ఊరు చుట్టూర నిర్మానుష్యంగా వుంది. పైన గద్దలు తిరుగుతున్నాయి. తాటిచెట్లకు లొట్లువేలాడుతున్నాయి. చుట్టూ చూస్తు రోడ్డెక్కాడు. వాహనాలు వస్తుపోతున్నాయి. సైరన్ చప్పుడుతో, పైలెట్ జీపు, దానివెనకాల రెండు మూడు కార్లు దూసుకువెళ్ళాయి. ఎవరో మంత్రిగారున్నట్టుంది. ఆయన ఆగి ఈ వూరు ఎందుకు ఖాళీ అయిందో అడగలేదే ! ఎలక్షన్లప్పుడు తప్ప ఈ నాయకులకు మరెప్పుడు ఈ జనం గుర్తురాన్నట్టుంది. వాళ్ళు లేకుంటే ఏం ఓటరు లిస్టు ఉంటే చాలు కదా? పత్రికవాళ్ళకు ఈ ఊరు సంగతి చెప్పాలి! అనుకుంటున్నప్పుడే బస్సు వచ్చి ఆగింది.

ఓ చేతిలో చక్రాలున్న పెద్ద సూట్‌కేసుతో మరో చేతిలో ఓ పెద్ద లగేజీ బ్యాగ్‌తో ఓ వ్యక్తి దిగాడు. కళ్ళకున్న చలువద్దాలను తీసి జేబులో వేసుకుంటూ సత్యాన్ని చూస్తూ "మీరు" అంటు ఆగిపోయాడు. బస్సు ఎక్కడానికి ప్రయత్నం చేస్తున్న సత్యం "ఈ ఊరి హెడ్‌మాస్టర్‌ను" అంటు బస్‌డోర్‌ను పట్టుకున్నాడు.

"మీరు సత్యం సారేనా అని"అన్నాడు నవ్వుతూ.

"అవును" అన్నట్టు తలాడించి బస్సుమెట్టు మీద కాలుమోపే ప్రయత్నంలో ఉన్నాడు సత్యం.

"ఎక్కడ పోతుండ్రు సార్"

"నన్ను గుర్తుపట్టారా సారు, నేను గోపాలాన్ని"

"చాలాకాలమైంది చూడక" అన్నాడు సత్యం గోపాల్‌ను ఎగాదిగా చూస్తూ.

"తరువాత బస్సుకు పోవచ్చు రండి" అన్నాడు గోపాల్ తన కుడి చేతికున్న వాచ్‌లో టైంచూస్తూ.

'సరే' అంటూ సత్యం మొదటిమెట్టు మీదుంచిన కాలును వెనక్కు తీసుకున్నాడు.

కండక్టర్ డోర్‌వేసుకుని "రైట్" అన్నాడు. బస్సు కదలింది.

"నీవు ఊరు విడిచిపోయి పదిహేను ఏండ్లకు పైన కాలే?"

"కాలేమరి, నా పెండ్లయి పదిహేను ఏండ్లయింది. దుబాయికి పోయిన మూడేండ్లకు పెండ్లయింది"

'నీ అత్తగారు కూడా బొంబాయి అనుకుంట" సత్యం.

"అందుకే కద సార్ ఈ వూరికి రాకుండా పోయింది. వస్తే బొంబాయి రావడం అటునుండి అటే మళ్ళి దుబాయికి పోవడం, పిల్లజల్ల అంతా ఆటెనాయే. అమ్మ—అయ్య ఇద్దరు చిన్నప్పుడే పోయిరి" అన్నాడు గోపాల్. తనకు తానే దిక్కులేనివాడుగ ఫీలైనట్టు ఆయన ముఖంలో కొట్టొచ్చినట్టు కనిపించింది.

"ఇల్లు, ఏమైన చెలుక" అడిగాడు సత్యం.

"ఇల్లుండే, దాన్ని మా పాలోడే మలుపుకుండట. చెలుకును అమ్ముకొనేగద దుబాయికి పోయింది. ఇప్పుడయితే ఏమిలేదు, ఊరోళ్ళను చూసిపోదామనివస్తి"

"అలాగ ఆ ఇంట్లో వుండే అంజయ్య మీ పాలోడేనా? అవును అన్నట్టు తలవూపుతూ రోడ్డు పక్కమ్మటి వున్న తంగెడు పొదలవైపు చూపునిలిపాడు. సరిగ్గా అప్పుడే ఓ పాము సర్‌న పరుగెత్తి పుట్టలోకిపోయింది. దాన్ని వెంటాడుతూ ఓ ముంగీస ఆ పుట్టదగ్గర ఆగిపోయింది.

"ఊరు చాలా మారిపోయింది సార్" చుట్టు కనిపిస్తున్న ఫ్యాక్టరీల వైపు చూస్తూ అన్నాడు.

"ఊపు మారిపోవడం, కాదు, పారిపోయింది కూడా"అన్నాడు సత్యం.

"అంటే" అంటు ఆశ్చర్యంగా చూశాడు గోపాల్.

"నిజమండి, పోనీరోడ్డుమీద కానీ, చుట్టుపక్కలకానీ మీకెవరైనా మనుషులు కనిపిస్తున్నారా?"

"అవును మనుషుల కదలికేలేదే" అంటూ చుట్టు పరిశీలనగా చూస్తూ సగం తెరిచివున్న పెదాల మీద చూపుడు వేలినుంచాడు.

"నీవు పోయిన్నాటికి నేటికి ఇక్కడ చాలా మార్పులొచ్చాయి"

"అవును సార్ పంటలు పండే భూములన్నీ ఫ్యాక్టరీలైనట్టు బొంబాయిలో మనోళ్ళు చెబుతుండేవాళ్ళు. కాని ఇంతకాడికొస్తదనుకోలేదు"

"మొదట్లో ఏది అట్లా అనిపించదు"

ఈ పొడుగుతావున్న ఫ్యాక్టరీలన్నీ మందులు తయారుచేసేవే. వాటి కాలుష్యంవల్ల వాతావరణమంతా విషపూరితమై మనుషులకు హాని చేస్తూ వున్నాయి, పసిపిల్లల ప్రాణాలను తీస్తూ వున్నాయి" అనగానే 'అట్లనా' అన్నట్టు చూస్తు "ఎంత ఘోరం" అని బరువైన శ్వాసవదిలాడు.

"ఈ భూములు అమ్ముకున్నోళ్ళు అప్పుడే ఇంకెక్కడన్న కొనుక్కోలేదు" అడిగాడు గోపాల్.

"ఆ పని చేయకనే ఇపుడు ఈ పాట్లు. అప్పుడు అమ్మిన డబ్బుతో కొందరు కోళ్ళఫారాలు పెట్టారు. ఈ విషపుగాలివల్ల లేయర్స్ గుడ్లుపెట్టలేదు. బాయిలర్స్ బతుకలేదు. అట్ల, అట్లఅందరు ఆరిపోయారు." సానుభూతిని కనబరిచాడు.

"ఛో. ఛో" అంటు అంగలార్చాడు గోపాల్.

"ఇట్లాంటి ఫ్యాక్టరీలను ఏ అడవిలోనో పెడితే ఏ బాధలు వుండవు. దుబాయిలోనైతే అట్లనే వుంటాయి"' "అట్లనా' అన్నట్టు చూస్తున్నాడు సత్యం. ఈలోపు బస్సువొచ్చి ఆగింది. "వస్త' అంటు సత్యం బస్సెక్కాడు. బస్సు కదిలింది.

గోపాల్ చూట్టూ చూసి తాను వెళ్ళే బస్సుకోసం చూస్తూవున్నాడు. పుట్టిపెరిగిన బాల్యం గుర్తొచ్చి కళ్ళనిండా కన్నీరు ఊరింది. ఎద నిండా ఏదో దిగులు నిండింది.

ఇంతకుముందు పుట్టలోకి పోయిన పాము పడగను బయటపెట్టి చూస్తూవుంది! •

## కోడలికి మామగారి ప్రశంస!

కొస్త చదువుకున్న ఆడపిల్లలే మెట్టినింటిలో 'తలలో నాలుకలా' ఉండడంలేదు కదా ఇక సినీతారామణుల సంగతి చెప్పాలా? అయితే కాజోల్ మామగారు వీరూ దేవగణ్ అలా అనుకోవడడం లేదు. "ఎవరన్నారు? సినీ తారలు ఇల్లాళ్లలా వుండలేరని?



కాజోల్ పెళ్లికాక ముందే తరచు మా ఇంటికి వస్తుండేది. అప్పుడెలా ఉందో ఇప్పుడూ అంతే. పెద్దలందరికీ మా పంజాబీల సంప్రదాయం ప్రకారం కాళ్లు తాకి నమస్కారం పెడుతుంది. మా ఇంట్లోవాళ్లు, చుట్టాలకే కాక, మా ఇరుగింటి పెద్దల కాళ్లు అలాగే తాకుతుంది. ఎప్పుడు తన అత్తగారికి ఒంట్లో బాగాలేదని కబురొస్తే అప్పుడు ఎక్కడున్నాసరే వెంటనే వచ్చి అత్తగారికి సేవ చేసుకుంటుంది. మా అమ్మాయిలిద్దరూ దగ్గర లేనికొరత కాజోల్ తీరుస్తుంది! దృష్టితగులుతుందేమో మా 'బేటీ'కి!" అంటున్నాడు. సెభాష్ కాజోల్! కీపిటప్!

## ఇరకాటంలో బ్రిటన్ కమిటి

దక్షిణాసియాలో పుట్టి బ్రిటన్‌లో స్థిర నివాసముంటున్న కుటుంబాలలో జరిగే బలవంతపు పెళ్లిళ్లను నిరోధించేందుకు అక్కడి ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసి సిఫారసులను కోరింది. ఇటీవల ఒక సిక్కు యువతిని ఆమె తల్లిదండ్రులు లండన్‌నుంచి పంజాబ్ పంపి, ఆమె ఇష్టానికి వ్యతిరేకంగా అక్కడి ఒక గ్రామీణ ప్రాంత యువకుడికి కట్టబెట్టే ప్రయత్నం చేశారు.



ఈ వ్యవహారం కోర్టు వరకూ వెళ్లి —ఏ యువతినైనా ఆమె ఇష్టంతో నిమిత్తం లేకుండా దేశంకాని దేశానికి (ఈ కేసులో ఇండియా) పంపించి పెళ్లి చేయాలని చూడడం కూడా పిల్లల అపహరణ నేరం కిందికే వస్తుందని హైకోర్టు తీర్పు ఇవ్వడంతో తిరిగి ఆమెను బ్రిటన్ తీసుకెళ్లారు. అలాగే నార్త్ ఇంగ్లండ్‌లో ఉంటున్న రుక్సానా నాజ్ అనే ఒక పాకిస్థానీ ముస్లిం యువతి బలవంతపు పెళ్లిని అంగీకరించక పోవడం, వారు కుదిర్చిన పెళ్లి కొడుకు ప్రమేయం లేకుండానే నాజ్ గర్భవతి కావడంతో ఆమె అన్న, తల్లి కలిసి ఆమెను దారుణంగా హత్య చేశారు. ఈ నేపథ్యంలోనే పై కమిటీ ఏర్పాటయింది. (ఫొటోలో: రుక్సానా)